

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 130 పేజీలు : 4 వెల: రూ : 2 బుధవారం , 17 జులై 2024


# గ్రేటర్ హైదరాబాద్‌కు పోటీగా

# మరో రెండు మున్సిపల్ కార్పొరేషన్లు..




అగ్రనేత న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహానగరంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న విపత్తుల నిర్వాహణ విభాగాన్ని మరింత విస్తరించాలనే ఆలోచనతో ఔటర్ రింగ్ రోడ్డు లోపలున్న అన్ని మున్సిపాల్టీలను కవర్ చేస్తూ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ (హైడ్రా) ను ఏర్పాటు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిని విస్తరిస్తుందనే ప్రచారం జోరుగాజరుగుతోంది. జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలక వర్గం గడువు మరో ఏడాదికి పైగా ఉంది. హైదరాబాద్ చుట్టూ ఉన్న 29 మున్సిపాల్టీల పాలక వర్గాల గడువు ఈ ఏడాది డిసెంబర్‌తో ముగుస్తోంది. అవుటర్ రింగ్ రోడ్డుకు అటు ఇటుగా ఉన్న మున్సిపాల్టీలను ఏం చేయాలనే దానిపై ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డును ప్రమాణికంగా తీసుకుని గ్రేటర్‌ను విస్తరించాలని తొలుత ప్రభుత్వం భావించినా.. రాజకీయ కారణాలతో ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది డిసెంబర్‌తో గ్రేటర్ చుట్టూ ఉన్న 22 మున్సిపాల్టీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్ల పాలకవర్గాల కాలపరిమితి ముగిసిపోతోంది. ఈ 29 మున్సిపాల్టీల భవిష్యత్‌పై నెక్ట్స్ ఏం చేయాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్‌ను కొంత మేరకు విస్తరించే అవకాశాలున్నాయి. కంటోన్మెంట్ లాంటి ప్రాంతాన్ని గ్రేటర్‌లో విలీనం చేసుకోనున్నారు. ఇకపోతే హైదరాబాద్ మహానగరం చుట్టూ ఉన్న 29 మున్సిపాల్టీలను మరో రెండు కొత్త మున్సిపల్ కార్పోరేషన్లుగా మార్చాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం. జీహెచ్ఎంసీకి ఒకవైపు ఉన్న నిజాంపేట, జవహర్ నగర్, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, అబ్దుల్లాపూర్ మెట్, బోడుప్పల్, ఫిర్జాదిగూడ, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, ఘటకేసర్, పోచారం, దుండిగల్, తూంకుంట మున్సిపాల్టీలను కలిపి.. గ్రేటర్ మేడ్చల్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అయితే సంగారెడ్డి జిల్లాలోని బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్ మున్సిపాల్టీలను ఏం చేయాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్‌కు మరోవైపున్న మణికొండ, నార్సింగ్, బండ్లగూడ జాగీర్, శంషాబాద్, జల్ పల్లి, బడంగ్ పేట, తుక్కుగూడ, ఆదిభట్ల, తుర్కయాంజల్, ఇబ్రహీంపట్నం తదితర మున్సిపాల్టీలతో పాటు మహేశ్వరం గ్రామీణ ప్రాంతాన్ని కలుపుతూ.. గ్రేటర్ మహేశ్వరం మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి.. మహేశ్వరాన్ని మహానగరంగా మారుస్తానని ప్రకటించినట్లు తెలుస్తోంది. మొత్తంగా జీహెచ్ఎంసీకి సమాంతరంగా గ్రేటర్ చుట్టూ మరో రెండు మున్సిపల్ కార్పోరేషన్ల ఏర్పాటుకు పూర్తి స్థాయిలో రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ రఫ్ డ్రాఫ్ట్ అమలులోకి వచ్చేసరికి ఎన్ని మార్పులు వస్తాయో చూడాలి.

## భూకబ్జా బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా



అగ్రనేత న్యూస్ : భూకబ్జాలు, సహజవనరుల దోపిడీపై ఏపీ సర్కార్ శ్వేతపత్రం విడుదల చేసింది. గత ప్రభుత్వ హయాంలో లక్షల ఎకరాల భూమి కబ్జా అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దాని విలువ 35వేల కోట్లకు పైగా ఉంటుందని వివరించారు. ప్రస్తుతానికి తమ రికవరీలో కబ్జా భూమి 1.70లక్షల ఎకరాలుగా తేలిందన్న ముఖ్యమంత్రి.. మరిన్ని బయటకు రావాల్సి ఉందన్నారు. ఇష్టానుసారం భూములను ఆక్రమించేశారంటూ.. వైసీపీ నాయకులపై విరుచుకుపడ్డారు చంద్రబాబు. సామాన్యుల పట్ల, అసైన్డ్ భూముల పట్ల దాష్టికంగా వ్యవహరించారన్నారు. కబ్జాదారుల దౌర్జన్యంతో భూములు కోల్పోయిన వారికి %ా% భరోసా ఇచ్చారు చంద్రబాబు. భూకబ్జా బాధితులు నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కబ్జా బాధితులకు తిరిగి భూమిని ఇప్పించే బాధ్యత తనదన్నారు. ఎవరి భూమిని వారికి అప్పగించే బాధ్యత తనదంటూ స్పష్టంచేశారు. మరి, ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుతో.. చాలా మంది బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉందని టీడీపీ నేతలు పేర్కొంటున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి : కేటీఆర్



హైదరాబాద్, అగ్రనేత న్యూస్ : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం పార్టీ ఫిరాయింపుల అంశంలో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఉంది. ఇదే విషయాన్ని స్పీకర్ గారికి గుర్తు చేశాం అని ఆయన తెలిపారు. అసెంబ్లీలో స్పీకర్‌ను కలిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

# సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ..

### విద్యుత్ ఒప్పందాలపై విచారణ కమిషన్ చైర్మన్‌ను మార్చాలని ఆదేశం



న్యూఢిల్లీ ,అగ్రనేత న్యూస్ : సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. విచారణ కమిషన్ చైర్మన్‌ను మార్చాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆదేశించారు. సుప్రీంకోర్టులో కేసీఆర్ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ విచారణ చేపట్టారు. విద్యుత్ విచారణ కమిషన్ చైర్మన్ ప్రెస్ మీట్ పెట్టడాన్ని సీజేఐ తప్పుబట్టారు. ప్రెస్‌మీట్‌లో అభిప్రాయాలు వ్యక్తపరచడం సరికాదని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. తక్షణం విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డిని మార్చాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు నూతన చైర్మన్ పేరును చెప్తామని తెలంగాణ ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ మనుసింఘ్వీ, సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. కేసీఆర్ తరపున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ట్రిబ్యునల్స్ ఉండగా, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ఎలా న్యాయ విచారణ ఎలా వేస్తారని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో విద్యుత్ కొనుగోలు చేశాం. మార్కెట్ రేట్ కంటే తక్కువగా, మేము యూనిట్ 3.90 రూపాయలకి మాత్రమే కొనుగోలు చేశాం. నేను మాజీ ముఖ్యమంత్రిని, ఇప్పుడున్న సీఎం ఈ అంశంపై అనేక ఆర్టీఐ వేశారు. ఇది కక్ష సాధింపు చర్య. విచారణకు ముందే దోషిగా తేలుస్తున్నారు. ఈఆర్సీ ఉండగా, మళ్లీ విచారణ కమిషన్ అవసరం లేదు. అత్యవసర పరిస్థితుల్లో టెండర్లు లేకుండా విద్యుత్ కొనుగోలు చేసే అవకాశం ఉంది. మేము రాష్ట్ర ప్రభుత్వము నుంచే విద్యుత్ కొనుగోలు చేశాం. ప్రభుత్వ సంస్థల ద్వారానే భద్రాద్రి థర్మల్‌కు సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడాము అని కోర్టుకు ముకుల్ రోహత్గీ తెలిపారు.

# తెలంగాణ లో భారీ వర్షాలు..

### రెంజ్ హెచ్చరిక జారీ చేసిన ఐఎండీ



అగ్రనేత న్యూస్ : తెలంగాణలో రాగల ఐదురోజుల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్న దక్షిణ ఒడిశా పరిసరాల్లో ఉన్న అల్పపీడనం ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్‌గఢ్‌ను ఆనుకొని విదర్భను ఆనుకొని ఉందని.. అనుబంధంగా ఉపరితల ఆవర్తం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో నైరుతి దిశగా వంగి ఉందని పేర్కొంది. అల్పపీడనం ఈ నెల 19న పశ్చిమ మధ్య ప్రాంతాలను ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం నుంచి గురువారం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇక గురువారం నుంచి శుక్రవారం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మరికొన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు పలుచోట్ల భారీ వర్షాపాతం రికార్డయ్యింది. నిజామాబాద్ జిల్లా సలూరలో 126 మిల్లీమీటర్లు, నవీపేటలో 116, కరీంనగర్ జిల్లా గంగాధరలో 117 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

# హెచ్ఐవీ నిర్మూలనకు సూది మందు..

# పరీక్షలు విజయవంతం..




హెచ్ఐవీ ఇన్ఫెక్షన్ నుంచి మనుషులను కాపాడేందుకు తయారు చేసిన సూది మందు పరీక్షలు విజయవంతమయ్యాయి. దక్షిణాఫ్రికా, ఉగాండాలలో నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్ సత్ఫలితాలను చూపించాయి. లెనకపవిర్ ఇంజెక్షన్ ను ఆరు నెలలకు ఒకసారి చొప్పున, ఏడాదికి రెండుసార్లు ఇవ్వడంవల్ల యువతులను హెచ్ఐవీ నుంచి కాపాడవచ్చని ఈ పరీక్షల్లో స్పష్టమైంది. రోజువారీ మాత్రల రూపంలో ఉన్న ఇతర హెచ్ఐవీ ఔషధాల కన్నా లెనకపవిర్ ఇంజెక్షన్ మెరుగైనదా.. కాదా..? అనే అంశాన్ని ఈ పరీక్షల్లో విశ్లేషించారు. ఈ మూడు ఔషధాలు ప్రీ-ఎక్స్‌పోజర్ ప్రొఫిలాక్సిస్ (పీఆర్ఈపీ) డ్రగ్స్ అని పరిశోధకులు తెలిపారు. ఈ ఇంజెక్షన్‌ను అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నట్లు గిలీడ్ సైన్సెస్ ఓ ప్రకటనలో తెలిపింది.

# రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా విగ్నేశ్వర్ రెడ్డి




## -వేం నరేందర్ రెడ్డి ని కలిసిన పరమేశ్వర్ రెడ్డి, విజ్ఞేశ్వర్ రెడ్డి

ఉప్పల్, జూలై 16( అగ్రనేత ): రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోదరుడు మందుముల విజ్ఞేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. విజ్ఞేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా హైకోర్టులో సేవలు అందించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి మందుముల విజ్ఞేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తనకు గొప్ప అవకాశం ఇచ్చారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు విజ్ఞేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా, ప్రభుత్వ నిర్ణయాలకు కట్టుబడి పని చేస్తానన్నారు.

# కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్







చిలుకా నగర్, జూలై 16 ( అగ్రనేత ): చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం కేటీఆర్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దంపతులతో మాట్లాడుతూ మన ప్రభుత్వం లేదని బాధపడాల్సిన అవసరం లేదని అనునిత్యం ప్రజలతో ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకుంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కేటీఆర్ ని కలిసిన వారిలో ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,శ్యామ్ తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ లో ఫ్లైఓవర్ పిల్లర్ల వద్ద కుంగిన రోడ్డు



## – అప్రమత్తమైన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు

ఉప్పల్, జూలై 16( అగ్రనేత ): ఉప్పల్ లో నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ల వద్ద రోడ్డు కుంగిపోయింది. ఉప్పల్ లోని హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న ఉప్పల్ -నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ల వద్ద వర్షానికి రోడ్డు కుంగడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. కారు రోడ్డుపై వెళ్తుండగా అకస్మాత్తుగా రోడ్డు కుంగిపోవడంతో గుంతలో వాహనం దిగబడింది. ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకొని గుంతలో నుంచి కారును బయటకు తీశారు. గుంత చుట్టుపక్కల సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. జిహెచ్ఎంసి ప్రాజెక్టు విభాగం ఈ. ఈ రోహిణి, డి. ఈ.ఈ రవీందర్ సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ బ్యాక్ ఫిలింగ్ మట్టి సరిగ్గా కూర్చోకపోవడం వల్ల రోడ్డు కృంగినదని అన్నారు. అన్ని పిల్లర్ల వద్ద మొరం మట్టి పోసి మ-రోసారి ఏ ఒక్క పిల్లరు కుంగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కారిడార్ పనులు జరుగుతున్న సమ-యంలో పర్యవేక్షణ లేకపోవడం వల్లే రోడ్డు కుంగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఏసియన్ థియేటర్ ఎదురు రోడ్డులో ఇదే తరహాలో పెద్ద గుంత ఏర్పడినప్పుడు ఆంజనేయులు అప్రమత్తమై గుంతను పూడ్చి వేయించారు.

# పోస్టులు పెంచి, పరిక్షలు వాయిదా వేయాలి



అగ్రనేత-హైదరాబాద్ : మోగా డీస్సీ మరియు గ్రుఫ్-2,గ్రుఫ్-3 పోస్టులు పెంచి, పరిక్షలు వాయిదా వేయాలని.... విధ్యర్థీ సంఘులు చలో సెక్రటేరియట్ ముట్టడికీ పిలుపునిచ్చారు, సెక్రటేరియట్ దగ్గర ఉద్రిక్తత వాతావరణం నేలకొందీ పోలీసులు రావడంతో వాతావరణం సర్దుమనిగిందీ పోలీసులు పలువురు విధ్యర్థీ లీడర్లను పోలీసులు అరెస్టు చేసారు...తమ డిమాండ్లను వేంటనే ప్రభుత్వం తీర్చులీ అని అందోళనకు దీగరు....మా కోరికలు ప్రభుత్వం వేంటనే తిర్చకపోతే....ఈ ఉద్యమం దీవ్ర స్తాయికీ చేరుకుంటుందీ అని విధ్యర్థీ సంఘం రాష్ట్ర నాయకుడు"కొంపేల్లీ రాజు,బిసి సంఘం రాష్ట్ర నాయకుడు రాజరం యాదవ్ మరియు పలువురు విధ్యర్థీ సంఘాలు నిరసనలు తెలిపారు!

# రామంతపూర్ లో అమ్మ మాట- అంగన్ వాడి బడిబాట.



రామంతపూర్, జూలై 16( అగ్రనేత ) :ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతపూర్ సెక్టార్ పరిధిలోని పాత రామంతాపూర్ లో మంగళవారం అంగన్వాడీ టీచర్లు వీధి వీధి తిరుగుతూ అమ్మ మాట-అంగన్వాడి బడి బాట కార్యక్రమాన్ని ప్రచారం నిర్వహించారు. రెండున్నర సంవత్సరం నుండి ఆరు సంవత్సరాల వరకు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు,కిశోర బాలికలు, సెక్టార్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# శ్రీ విజయ గణపతి ఆలయంలో ఘనంగా శ్రీ వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు





## – పాల్గొన్న ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**చిలుకానగర్, జూలై 16 ( అగ్రనేత ):** చిలుకానగర్ డివిజన్ లో గల రాఘవేంద్ర నగర్ కాలనీ శ్రీ విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో శ్రీ వారాహి దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నవచండీయాగం, పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు కంచర్ల భరత్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏం సతీష్ కుమార్ , రామరాజు యాదవ్ ,గోపు సదానంద్ ,రాజేష్, కృష్ణ నాయక్, అజయ్ గుప్తా, రాజు, ఆలయ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ , చుక్క రెడ్డి, రాజేశం, జాజుల నాగేష్ భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్





## – బాధితురాలకు తోపుడు బండి అందజేసిన కార్పొరేటర్

నాచారం, జూలై 16( అగ్రనేత ): ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న ప్రహరీ గోడ కూలిపోవడంతో గోడ పక్కనే సుమారు 12 సంవత్సరాల నుండి తోపుడు బండి పెట్టుకుని పూలు అమ్ముతున్న వస్తుంది. వి ఎస్ టి కాలనీకి చెందిన సుజాత తోపుడు బండి పై గోడ కూలి పడడంతో పూర్తి ధ్వంసం అయింది . విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సోమవారం రోజు ఉదయం సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత మహిళతో మాట్లాడటం జరిగింది. వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని వారికి ఒక కొత్త తోపుడు బండి కొనిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ ప్రకారం మంగళవారం కొత్త తోపుడు బండి కొనివ్వడం జరిగింది. దీనికి సంతోషించిన బాధితులు కార్పొరేటర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాస నాయకులు సాయి చంద్రశేఖర్, భూపాల్ రెడ్డి, రామకృష్ణ, గద్ద యుగంధర్, రామచందర్, దానం కుమార్, రాజేష్,చిన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ జన్మదిన వేడుకలు





రామంతపూర్, జూలై 16( అగ్రనేత ):రామంతపూర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రామంతపూర్ ముదిరాజ్ సంఘం కార్యాలయంలో మంగళవారం ముదిరాజ్ సంఘం , జ్యోతిరావు పూలే సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు శంకరయ్య, మురళి రాజ్ పాల్,సురేష్, జ్యోతి రావు పూలే సంఘం సభ్యులు జగదీష్, నరసింహ, దుర్గయ్య,సత్తయ్య, లక్ష్మణ్, సురేష్,పూనం మల్లేష్,తులసి బాబా, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బుర్ర మహేందర్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మీ చేక్కుల పంపిణీ

అగ్రనేత-హైదరాబాద్ : అమీర్ పేటా డివిజన్ లో కళ్యాణ లక్ష్మీ చేక్కుల 29, పంపిణీ చేశారు సనత్నగర్ శాసనసభ్యులు (మాజీమంత్రి) "తలసాని శ్రీనివాస్ యాదవ్", మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, స్తానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు!



# పంపు లైన్ లీకేజీ మరమ్మతు పనులు చేయించిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎంపీటీసీ రవీందర్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 16 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో%ఱ% కేంద్రంలో గత కొన్ని రోజులుగా చర్చి దగ్గరలో రోడ్డుపై మిషన్ భగీరథ వాటర్ పైపు లైన్ లింక్ అవ్వడంతో రోడ్డు పైకి వాటర్ వస్తున్నాయని అక్కడ ఉన్న మాజీ ఎంపిటిసి రవీందర్ మరియు రాజు కాలనీవాసులు స్థానిక ఎంపీ సురేష్ షెట్కార్ మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి తెలుపగా ఈ రోజు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక మిషన్ భగీరథ అధికారులు స్వయంగా స్పందించి వెంటనే పైపులైను లీకేజ్ అనేది స్థానిక మాజీ ఎంపీటీసీ రవీందర్ మరియు రాజు దగ్గర ఉండి పనులు పూర్తయ్యే వరకు అక్కడే ఉన్నారు.అనంతరం మాజీ ఎంపీటీసీ రవీందర్ మాట్లాడుతూ సమస్యను వెంటనే స్పందించి పూర్తి చేసినందుకు వారికి మనూర్ గ్రామ తరపున నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదవి విరమణ చేసిన టు టౌన్ సబ్ ఇన్స్ పెక్టర్ నర్సింలుకు ఘన సన్మానం



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి : జహీరాబాద్. సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిది పట్టణ పోలీస్ స్టేషన్లో టు టౌన్ పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్, వికారాబాద్ డిఎస్పిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన నర్సింలు ని వారి బందువులు, ఆత్మీయులు నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, కానిస్టేబుల్ సిబ్బంది, వివిధ కుల సంఘాల నాయకులు వారి బందువులు సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది... ఈ సందర్భంగా సామాజిక సేవకులు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు బరుర్ దత్తాత్రి మాట్లాడుతూ టు టౌన్ సబ్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న ఎస్ఐ నర్సింలు విధులకు అంకిత భావంతో పూర్తి చేసి, తన సర్వీసులో క్రమశిక్షణతో పనిచేసి, లంచాలు తీసుకోకుండా నితి, నిజాయితీతో, చిత్తశుద్ధితో పని చేసి పదవి విరమణ చేయడం అభినమందనియమని అన్నారు. శేషా జీవితం ఆయుష్షు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మల యుగంధర్



ఖమ్మం అగ్రనేత: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన: తుమ్మల యుగంధర మ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి తనయుడు సోమవారం ఐడిఓసి భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి మరియు పెండింగ్ డెవలప్మెంట్ వర్క్స్ తదితరు అంశాల గురించి జిల్లా కలెక్టర్ తో తుమ్మల యుగంధర్ సుదీర్ఘంగా వారు చర్చించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే తన దృష్టికి వచ్చిన ఖమ్మం నియోజవర్గంలో వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు.

# గిడ్డంగుల శాఖ చైర్మన్ కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు




కూసుమంచి అగ్రనేత: చైర్మన్ హోదాలో తొలిసారిగా రాయల ఖమ్మం రాక. ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు.పైనంపల్లి నుంచి ఖమ్మం వరకు భారీ ర్యాలీ. గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తెస్తా. రాయల నాగేశ్వరరావు .రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ హోదాలో తొలి సారిగా ఖమ్మం వస్తున్న రాయల నాగేశ్వరరావు కు జిల్లా సరిహద్దు నేలకొండపల్లి మండలం పైనంపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తీచుకొస్తా అన్నారు.తనపై నమ్మకం ఉంచి నాకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను రైతు బిడ్డగా రైతులకు అందుబాటులో ఉ ఒడి సేవలందిస్తానన్నారు. మరిన్ని నూతన గిడ్డంగులు నిర్మించేందుకు కృషి చేస్తానని రాయల నాగేశ్వరరావు అన్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో నేలకొండపల్లి మీదుగా ముదిగొండ మండలం వెంకటాపురం లోని పంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ తన మాతృ మూర్తి రాయల కమలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి రెడ్డి భవన్ కు చేరుకున్న రాయల..అక్కడ కొద్దిసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. అక్కడ నుంచి మామిళ్లగూడెం లోని వివిసి పంక్షన్ హాల్లో బంధు, మిత్రులు ఏర్పాటు చేసిన అభినందన సభలో రాయల పాల్గొన్నారు

# శ్రీ నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ 12,00,032



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 16 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్ల పోచమ్మ హుండీలను స్థానిక పోలీస్ అధికారులు ,ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప ,అధికారులు నేతృత్వంలో మంగళవారం లెక్కించారు.అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప మాట్లాడుతూ .... భక్తులు సమర్పించిన కానుకలు రూ 12,00,032 లక్షలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఆలయం ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దు స్వామి నాగేష్ స్వామి, ఆలయం సంబంధించిన రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 16 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం పరిధిలో సిర్గాపూర్ నుండి నారాయణఖేడ్ వెళ్లే దారిలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా రెండు డ్రంకెన్ డ్రైవ్ కేసు లు నమోదు చేయడం జరిగింది డాక్యుమెంట్స్ లేని కారణంగా అట్టి వాహనాలను సీజ్ చేసాం.మండల ప్రజలకు ముక్య గమనిక, ఎవరైనా తాగి బండి నడిపిస్తే జైలు కు పంపించడం జరుగుతుంది. ఎవరు కూడా తాగి నదిపియద్దు ఏదైనా జరగరానిది జరిగితే తన ఫ్యామిలీ కి గానీ,తన కు గానీ ఇబ్బంది అవుతుంది, అదేవిధంగా ఆర్.సి లైసెన్స్, ఇన్సూరెన్స్ కూడా తప్పక కలిగివుండాలి. ఇది ఏ ఒక్కటి లేకున్నా వాహనం సీజ్ చేస్తాం అని ఎస్ఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి



ఖమ్మం అగ్రనేత: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత శుభ్రత అవసరమని ప్రతి ఒక్క ఇంటి ఆవరణలో ఎలాంటి వర్షపు నీరు నిలువ లేకుండా నీటి కుళాయిలలో ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని వర్షపు నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిలో దోమలు చేరి ఆ దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు సోకుతాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జ్వరం వచ్చినట్లయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ప్రమాదం జరుగుతుందని అన్నారు. మరి ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల చాలా జాగ్రత్త తీసుకోవాలని వారిని వర్షపు నీటిలో తడవకుండా చూడాలని వారి దుస్తులను ఎప్పటికప్పుడు మార్చాలని ఇంట్లో తాగునీరు గోరువెచ్చగా నీళ్లు వేడి చేసుకొని తాగాలన్నారు. ప్రజలు జ్వరం రాగానే నిర్లక్ష్యం చేసి తీవ్రతరం అయిన తర్వాత లక్షల రూపాయలు హాస్పిటల్లో ఖర్చు పెడతారని ముందు జాగ్రత్త పడితే త్వరగా నయం అవుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య రక్షణకై ప్రభుత్వ ఆసుపత్రులకు కోట్ల రూపాయలను మంజూరు చేసి ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించిందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.

# నూతన బదిలీపై వచ్చిన ఎస్ఐ రాజశేఖర్ ను సన్మానించిన మానూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 16 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం ఎస్ఐ గా బదిలీపై వచ్చిన నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రాజశేఖర్ వారికి ఈ రోజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ చౌదరి,మానూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్,పండరి రావు, ఎల్గోయి మాజీ సర్పంచ్ జగదీష్ రెడ్డి, నాగేందర్, సంగమేశ్వర పటేల్, సునీల్, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించారు.అనంతరం అధ్యక్షులు సుభాష్ రావు పటేల్ మాట్లాడుతూ..సమస్యలపై పలు సూచనలు అడిగి తెలుసుకున్నారు తదుపరి మానూర్ మండలం పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ చట్టాల పైన ప్రజలకు అవగాహన సదస్సు కనిపించాలని పేర్కొన్నారు.స్థానిక ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ... ఎప్పుడూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి ఇబ్బందులూ ఉన్న వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# నూతనంగా ఎన్నికైన నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ ఛైర్మెన్.



**అబ్దుల్ రహీమ్ కు అభినందనలు తెలిపిన. ఎంపీ సురేష్ షేట్కార్.**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 16 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్ద మండలం ఏస్గి గ్రామంలో జన్మించిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ కు నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ చైర్మన్ గా జాతీయ అధ్యక్షులు నియమించడం పట్ల ఎంపీ సురేష్ షెట్కార్ వారి నివాస గృహంలో అబ్దుల్ రహీం కు ఘనంగా జరిగింది శాల్వ తో సన్మానించి పూల బోకేనా ఇచ్చి ఘనంగా సన్మానించి అభినందించారు . అనంతరం ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ నేను ఎల్లపుడూ అండగా ఉంటానని ప్రజలకు అన్ని రకాలుగా ప్రజల హక్కుల పరిరక్షణ కోసం,రాజ్యాంగం పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని వారు అన్నారు. తెలంగాణ స్టేట్ నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్గా నియమించడం సంతోషకరము ఉ ఒదని ఆయన పేర్కొన్నారు సోషల్ వర్కర్ గా అంబేద్కర్ అడుగుజాడలు నడుస్తూ మానవ హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తూ, రాజ్యాంగ పరిరక్షణ కోసం పేద ప్రజలకు అండగా నిలుస్తూ సమాజంలో ముందుకు సాగుతున్న అబ్దుల్ రహీం నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు ఆయన సేవలను గుర్తించి తెలంగాణ స్టేట్ చైర్మన్గా నియమించడం నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పేద ప్రజలందరూ ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు సంతోష వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమ లో అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు తయ్యబ్ పాల్గొన్నారు.

# ఎల్గోయి గ్రామంలో పంటలను పరిశీలించిన ఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు





సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 16 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో ఎల్గోయి గ్రామంలో మంగళవారం నారాయణఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో పత్తి మరియు సోయా పెసర పంటలను పరిశీలించడం జరిగింది.అనంతలం ఈ సమయంలో పత్తి మరియు సోయా పంటలలో చేపట్టవలసిన వ్యవసాయ పనులపై రైతులకు సలహాలు సూచనలు చేయడం జరిగినది

మొక్క ఎదుగుదలకు ముందుగా గుంటుకలు తోలడం వలన కలుపు నివారణతో పాటుగా వేరువ్యవస్త ధృఢంగా అవ్వడమే కాకుండా గాలి సూర్య రష్మి తగిలి మొక్క ఎదుగుతున్నది ఈ సమయంలో కలుపు నివారణ చేపట్టిన తర్వాత పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులను వేయరాదు పత్తిపంటలో రసం పీల్చే పురుగులు అనగా తెల్ల దోమ పచ్చ దోమ పేను గమనించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ. దీని నివారణకు ఎసిట మై ప్రిడ్ మందును0.2 గ్రాములు ఒక లీటర్ నీటికి కానీ ఇమిడా క్లోపేడ్ 0.25 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి కానీ తయో మితాగ్జం 0.2 గ్రాములు కాని ఫి ప్రోనిల్ 2 ఎంఎల్ఒక లీటర్ నీటికి కలిపి వీటిలో వేప నూనె 5 ఎంఎల్ తప్పనిస రిగా కలిపి పిచికారీ చేయవలెను సోయా పంటలు పచ్చ పురుగును గమనించడం జరిగినది ప్రధానంగా ఆకులను తింటూ ఉదయము మరియు సాయంత్రం వేళలో భూమిలోపట్నుంచి పైకి వచ్చి తిని వెళ్లిపోతున్నది దీని నివారణకు క్లోరోపైరీఫాస్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలిపి ఉదయము కానీ సాయంత్రము గాని మందును పిచికారి మరియు దీనితో పాటుగా క్లోరోపైరీఫాస్ం లాబ్డా సైలోత్రిన్ మందును ఒక ఎకరానికి 500 మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి ఉదయము 11 గంటల లోపు లేకపోతే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పిచికారీ చేయాలి అని పేర్కొన్నారు.

# రేషన్ కార్డు ఇల్లు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

కూసుమంచి **అగ్రనేత** రేషన్ కార్డులు, కొత్త పెన్షన్స్, ఇల్లు, ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి. మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్ కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెసు అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసింది ఆరు గ్యారెంటీలు ఇంకా ఎన్నో హామీలు మ్యానిఫెస్టీలో ఇచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7 నెలలు పూర్తి కావస్తున్నది ఇచ్చిన వాగ్దానాలు అమలులో చేయడంలో విఫలం అయ్యారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య అన్నారు. ఎం వెంకటాయపాలెం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ గుగ్గిడి ఐలయ్య అధ్యక్షతన జరిగినది. ఈ జనరల్ బాడీ లో ముఖ్య వక్తగా పాల్గొన్న వెంకయ్య మాట్లాడుతూ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్స్, ఇల్లు, ఇళ్ల స్థలాలు, అరులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని ఇచ్చి గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని. అరులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దాన ప్రకారం కొత్త పెన్షన్స్ పెంచి ఇవ్వాలని. వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని. భావన. నిర్మాణ కార్మికులకు, ఇతర అసంఘటిత కాంటాక్ట్ కార్మికులకు సెలవుతోపాటు కూడిన కనీస వేతనాలు అమలు చేయాలని. రైతాంగ రుణాలను రద్దు చేయాలి. కొత్త రుణాలు ఇవ్వాలని. పంటల భీమా పథకం జూలై ,ఆగస్టు నెలలోన అమలు చేయాలని. రెండు లక్షల రుణమాఫీ వెంటనే ప్రకటించాలని.



నిరుద్యోగ ఖాళీలపై శాతపత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని. స్కాలర్షిప్ ను ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన అన్నారు. జూలై 22న తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు. 29న కలెక్టరేట్ ముందు ధర్నాలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు మళ్ళీదు నాగేశ్వరరావు, మారుతి మల్లయ్య. కుర్ర వెంకన్న. పార్టీ గ్రామ కార్యదర్శి బాలేన యాదగిరి. రెంటాల యాదగిరి. బందెల లలిత. కొట్టే సత్యవతి, రెంటాల రూప, గుగ్గిడి సత్యం. గుగ్గిడి రామదాసు. తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టైక్వాండో ఛాంపియన్ షిప్ లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

ఆర్మూర్,జులై16 **అగ్రనేత** ప్రతినిధి లిక్కి. శ్రావణ్ : హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన 7వ తెలంగాణ రాష్ట్ర తెక్వాండో చాంపియన్ షిప్ లో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ క్రీడా కారులు ప్రతిభ చాటారు .ఆర్మూర్ లో గల రాయల్ టైక్వాండో అకాడమీ కి చెందిన 15 మంది క్రిడా కారులు ,సబ్ జూనియర్,కెడిట్ ,జూనియర్ ల్లో పాల్గొన్నారు. అ%శీ%దులో.3.బంగారు .4రజత.4కాంస్య .మొత్తం 11 పథకాలు సాధించారు. దాసరి ధ్రువ బ్లాక్ బెల్ట్ ఒలింపిక్ మెంబెర్ మహేశ్వర్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ తీసుకోవడం జరిగింది అని కోచ్ ,జిల్లా టైక్వాండో అధ్యక్షుడు సాంబడి ప్రవీణ్ తెలిపారు.



## నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ కు సన్మానించిన ఖేడ్ పేరెంట్స్ కమిటీ సభ్యులు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 16 **అగ్రనేత** న్యూస్ రిపోర్టర్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల నారాయణఖేడ్ కు నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ శ్రీ లింగారెడ్డి గారికి సన్మానించడం జరిగింది.కష్టకాలంలో ఉన్న ఈ గురుకులంను మీరు సరైన గాడీలో పేట్టి మా పిల్లలకు న్యాయం చేయాలని మేము కోరగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ మీ కష్టాన్ని వమ్ము చేయకుండా ఈ హాస్టల్ ని తిర్చిదిద్ది, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నావంతు కృషి చేస్తానని,మీ సాహయ సాకారాలు ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ బంగార్రాజు, నర్సాపూర్ శంకర్,సంజీవ్, నర్సింహులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మరియు అధికారులు

కూసుమంచి **అగ్రనేత**: వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కూసుపంచి కూసుమంచి గ్రామము మరియు గ్రామపంచాయతీ కార్యాలయం నందు మొక్కలు నాటినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి గ్రామపంచాయతీ నెంబర్లు సర్పంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



## బీపాత్మ పీర్లకు మొక్కలు చెల్లించుకున్న బోరంచ గ్రామస్తులు యువత యువకులు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 16 **అగ్రనేత** న్యూస్ రిపోర్టర్ :
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో ఒక నాలుగు రోజులు కొనసాగుతున్న మొహర్రం పండుగ సందర్భంగా మంగళవారం దుందేకుళ మసీదు దగ్గర బీపాత్మ పీర్ల కు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఆడపడుచులు చిన్న పెద్ద తేడా లేకుండా పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని తవతమ మొక్కలు సమర్పించుకున్నారు.అనంతరం వాడవాడలో తిరుగుతూ ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుతూ



పాడుతూ తిరిగి మసీదు చేరుకొని గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఆశీర్వదిస్తూంది అనంతరం మసీదు నిర్వాహకులు మాట్లాడుతూ...బీపాత్మ పీర్ల అనేది చాలా ముఖ్యమైన ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లప్పుడూ ప్రజలకు ఉంటాయి అని పేర్కొన్నారు.అనంతరం ప్రతి ఒక్కరూ మొక్కలు తీర్చే శక్తి ఉంది అని తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు, ప్రోటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు ఫిర్యాదు



**అగ్రనేత** రిపోర్టర్ మల్కాజిగిరి :బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు, పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా గెలిచిన తమ ఎమ్మెల్యేలను అభివృద్ధి పనులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డు అడ్డుపడుతుందని మరియు ప్రోటోకాల్ విషయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అవమానపరిచే విధంగా అధికారులను ప్రోత్సహిస్తున్నారని, అభివృద్ధి గురించి అడిగితే అధికారుల చేత తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని అన్నారు. తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడం లేదని అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన నిర్వహిస్తే తనపైనే డిప్యూటీ కమిషనర్ చేత అల్వాల్ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసు పెట్టారని, అదేవిధంగా మౌలాలి డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి వెళితే స్థానిక కాంగ్రెస్ గుండాలతో దాడికి యత్నించారని స్పీకర్ గారికి తెలియజేయగా, ఆ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి డిసిపి దృష్టికి తీసుకెళ్లాలని స్పీకర్ గారు తెలియజేశారని తెలిపారు.అదే విధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాల్లో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు స్పీకర్ దృష్టికి తీసుకెళ్లామని, బిఆర్ఎస్ గెలిచిన నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన వారికి ప్రాధాన్యత ఇస్తూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను నిర్లక్ష్యం చేస్తున్నారని, వీటిన్నింటిపై దృష్టి సారించి పరిష్కరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బృందం కోరిందని తెలిపారు.స్పీకర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కేపీ వివేకానంద గౌడ్ ఉన్నారు.

## ముత్తారెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే రోషన్.




చింతలపూడి **అగ్రనేత** న్యూస్ : ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న టిడిపి చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ సీనియర్ నాయకులు జగ్గవరపు. ముత్తారెడ్డి ని హైదరాబాద్ వారి నివాసంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగ .రోషన్ కుమార్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తి ఆరోగ్యంతో కోలుకొని మరల రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీకి మరింత సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చలపతి, కనమతరెడ్డి. రాజశేఖర్ రెడ్డి, గఫూర్, వినోద్, తాటి.మణింద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పరామర్శించిన ఆర్డీవో కిరణ్ కుమార్



**-విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉందన్నారు**
**-గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్**

**అగ్రనేత**,(గూడూరు) :గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులందరికీ ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యుల ఎప్పటికప్పుడు పరీక్షల నిర్వహిస్తున్నారని గూడూరు ఆర్టీవో కిరణ్ కుమార్ వెల్లడించారు. నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నాయుడుపేట, గూడూరు ,నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మంగళవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్



పరామర్శించి ఆరోగ్యం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై ఆర్టీవో కిరణ్ కుమార్ వైద్యులతో చర్చించారు.అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ కలుషితమైన ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై 30 మంది విద్యార్థులు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని తెలిపారు ప్రస్తుతం చిన్నారుల పరిస్థితి బాగుందని ఇద్దరిని నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించడం జరిగిందని ఎప్పటికప్పుడు వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.అదే విధంగా అక్కడే ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులతో కూడా చర్చించారు. ఆర్డీవో వెంట మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, వైద్యులు ఉన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co